క్లుప్తంగా

ఉత్సాహంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, పల్లా దుర్గారావు

బీచ్ రోడ్డు: ఐదేళ్ల పాటు ప్రజాపాలన అందించిన వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని జీవీఎంసీ 28వ వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ కోరారు. శనివారం జై సంతోష మాత కాలనీలోని 199, 200 బూత్‌లలో వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావుతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. కార్యకర్తలతో ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కోసం వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తూర్పు ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొత్స ఝాన్సీకి పాస్టర్ ఫెలోషిప్ మద్దతు



బొత్స ఝాన్సీని కలిసి మద్దతు తెలుపుతున్న పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు

మధురవాడ: వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్ ఫెలో షిప్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శనివారం విశాఖలో ఆమెను కలిసి విజయానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. క్రైస్తవ సంఘాల తరపున కన్వీనర్ బొడవరపు కరుణాసాగర్, ఇతర జిల్లా పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు, సంస్థల ప్రతినిధులు పాస్టర్ ప్రభుదాస్, డానియేల్, పాల్ రాజ్, జయరాజ్ పాల్గొన్నారు.

హాస్టల్ కార్యాలయం పరిశీలన

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల హాస్టల్ కార్యాలయాన్ని వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి శనివారం ఉదయం సందర్శించారు. కార్యాలయ నిర్వహణ, విధులు, ఫైల్స్ నిర్వహణ ప్రత్యక్షంగా పరిశీలించారు. హాస్టల్ ఆదాయం, ఖర్చులు, నిర్వహణ, మెయింటెనెన్స్ తదితర అంశాలను వార్డెన్ ఆచార్య ఎ.కె.ఎం.పవార్.. వీసీకి వివరించారు. హాస్టల్‌లో డైలీ రిపోర్ట్‌ను నూతనంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న విధానాన్ని వీసీ మెచ్చుకున్నారు. వర్సిటీ పరంగా హాస్టల్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల చోరీ

మద్రిపాలెం: ఆటోలో వస్తుండగా ఓ మహిళ హ్యాండ్‌బ్యాగ్‌లో బంగారు ఆభరణాలు కలిగిన పర్సు చోరీ జరిగిన ఘటన కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. ఆరిలోవ తోటగురువు ప్రాంతం అన్నానగర్‌లో నివసిస్తున్న విశాలాక్షి అనే మహిళ ఈ నెల 26న కంచరపాలెంలో జరిగిన బంధువుల ఫంక్షన్‌కు వచ్చేందుకు ఆటో ఎక్కారు. ఆమె మధ్యలో సొంత పనులు ఉండటం వల్ల 2 తులాల నెక్లెస్, మూడున్నర తులాల హారం హ్యాండ్‌బ్యాగ్‌లోని ఓ పర్సులో పెట్టుకుని, పనులు ముగించుకుని ఓల్డ్ డెయిరీ ఫారం వద్ద ఆటో ఎక్కి, మద్దిలపాలెంలో దిగి.. అక్కడ నుంచి మళ్లీ వేరే ఆటోలో బంధువులతో కలిసి కంచరపాలెంలోని ఫంక్షన్ హాల్‌కు వెళ్లారు. అక్కడ నగలు పెట్టుకుందామని తీరా బ్యాగ్ తీసి చూడగా అందులో ఐదున్నర తులాల బంగారు ఆభరణాలు పెట్టుకున్న పర్సు కనిపించలేదు. అంతటా వెతికినా ప్రయోజనం లేకపోవడంతో విశాలాక్షి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓల్డ్ డెయిరీఫాం నుంచి ఆటోలో వచ్చినప్పుడు తన నగలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించి ఉంటారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో క్రైం ఎస్ఐ జె.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు.

నవశకానికి శ్రీకారం

- వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై తూర్పు నియోజకవర్గ ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల ముందు విడుదల చేసిన మేనిఫెస్టోను అధికారంలోకి వచ్చాక 99 శాతం అమలు చేశారని.. సీఎం జగన్ ఎప్పుడూ చేయగలిగేవే చెబుతారని.. చెప్పారంటే చేస్తారని కొనియాడుతున్నారు. గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగించడంతో పాటు అమ్మఒడి రూ.17 వేలకు, రైతు భరోసా రూ.16 వేలకు, పింఛన్ రూ.3,500కు పెంచడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనంతా సీఎం జగన్ పాలనలో సామాజిక న్యాయం సాకారమైందని.. మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి అయితే మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

– ఆరిలోవ/ఎంవీపీ కాలనీ/బీచ్‌రోడ్డు/ఏయూ క్యాంపస్



టీవీలో మేనిఫెస్టో విడుదల కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు

నిజాయితీ గల మేనిఫెస్టో



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజాయితీ గల మేనిఫెస్టోను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంత చెయ్యగలరూ అంతా చేసే ప్రయత్నం చేశారు. ఏం చేయగలరో నిర్భయంగా బయటకు చెప్పారు. అనవసరమైన హామీలకు, మోసాలకు తావులేకుండా మేనిఫెస్టోని రూపొందించారు.

– ఉరుకూటి మురళీమోహన్, 20వ వార్డు

వాస్తవాలకు దగ్గరగా ఉంది



గతంలో ఏ రాజకీయ నాయకుడు గానీ, పార్టీ గానీ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన దాఖలాలు లేవు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తరువాత అమలు చేస్తామని చెప్పి తప్పించుకుంటారు. చంద్రబాబులా సాధ్యం కాని హామీలు ఇచ్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేయాలని అనుకోవడం లేదు. అది ఆయన మాటల్లో స్పష్టంగా తెలుస్తుంది. 2024 మేనిఫెస్టో వాస్తవాలకు దగ్గరగా ఉంది.

– సురేష్, రామ్‌నగర్

నమ్మకమైన హామీలు



ప్రజలను మోసం చేయాలని కాకుండా అమలు చేయడానికి వీలైన, నమ్మకమైన హామీలతో కూడిన మేనిఫెస్టోను వైఎస్సార్ సీపీ ప్రకటించింది. చంద్రబాబులా రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా హామీలు ఇవ్వలేదు. ప్రజలకు అర్థం అయ్యేలా.. అవసరం ఉన్న హామీలను మాత్రమే వైఎస్ జగన్ ప్రకటించారు. ఇంత నిజాయితీగా హామీలు అమలు కోసం చెప్పిన జగనన్నను మేం నమ్ముతాం.

– ధనుంజయరావు, మద్దిలపాలెం

సంక్షేమ పథకాలన్నింటికీ ప్రాధాన్యం



2024 ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సీఎం జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఇస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటికి ప్రాధాన్యం కల్పించారు. అమ్మఒడి, పెన్షన్ వంటి పథకాలకు సముచిత స్థానం కల్పిస్తూ నిధులు పెంచారు. పెన్షన్‌కు క్రమంగా నిధులు పెంచేందుకు ప్రధాన్యమిచ్చారు. దీంతో పాటు విద్య, వైద్యానికి ప్రధాన్యమిస్తూ భవిష్యత్ విజన్‌ను మేనిఫెస్టో ద్వారా చక్కగా వివరించారు.

– యమనరెడ్డి కుమార్‌రెడ్డి, చినవాల్తేర్

ప్రజా సంక్షేమంపై నిబద్ధత



ప్రజా సంక్షేమంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకున్న నిబద్ధతను 2024 ఎన్నికల మేనిఫెస్టో ద్వారా మరోసారి చాటుకున్నారు. సంక్షేమ పథకాలు అన్నింటికి నిధులు పెంచారు. రాష్ట్రంలో చిన్నారుల చదువుకు బాటలు వేసేందుకు అమ్మఒడి పథకం నిధులు రూ.17 వేలకు పెంచడం అభినందనీయం. నిజాయితీ గల సీఎం జగన్ మేనిఫెస్టోకి ప్రజల ఆదరణ ఉంటుంది.

– పి.కరుణ, వాసవానిపాలెం

ప్రజలు పట్టం కట్టడం ఖాయం



ఒక పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి ప్రతిబింబించేలా సీఎం జగన్ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను రూపొందించారు. పోర్టులు, అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా సంపదను సృష్టించేందుకు శ్రమించడంతో పాటు ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు సీఎం జగన్ ప్రస్తుత మేనిఫెస్టో ద్వారా కృషి చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఈ మేనిఫెస్టోకి ప్రజలు పట్టం కట్టడం ఖాయం.

– కె.సంధ్యారాణి, 19వ వార్డు

అక్షరాస్యతలో కేరళను మించిపోతుంది..



అమ్మఒడి పథకం ద్వారా ఐదేళ్లుగా రాష్ట్రంలో తల్లులంతా పూర్తి స్థాయిలో ఉపశమనం పొందుతున్నారు. ఈ పథకం వారి పిల్లలను చదివించుకునేందుకు పూర్తి భరోసా కల్పించడమే ఇందుకు నిదర్శనం. ఈ నేపథ్యంలో పథకాన్ని మరోస్థాయికి చేర్చేందుకు సీఎం జగన్ మేనిఫెస్టో ద్వారా చేసిన కృషి అభినందనీయం. రూ.15 వేలు నంచి రూ.17 వేలుకు అమ్మ ఒడి నిధులు పెంచడంతో రాష్ట్రంలో అక్షరాస్యతలో కేరళను మించడం ఖాయం.

– ఎస్.త్రివేణి, వాసవానిపాలెం

నవరత్నాలు కొనసాగింపు ప్రశంసనీయం



వైఎస్సార్‌సీపీ ఈ ఐదేళ్లలో నవరత్నాలు పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేసింది. ఆ పథకాలు వల్ల ప్రజలకు ఎంతో మేలు కలిగింది. మళ్లీ వాటిని కొనసాగిస్తామని, వాటికి తోడు మరింత సహకారం జత చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం గతంలో అమలు చేసిన జగన్‌పై పూర్తి నమ్మకం ఉంది.

– రాధాకృష్ణ, ఆరిలోవ

అమ్మఒడి పెంపు ఆనందంగా ఉంది



సీఎం వైఎస్ జగన్ ఏదైనా చెబితే చేస్తారు అనే నమ్మకం ఉంది. అమ్మఒడి పథకానికి రూ.15,000 నుంచి రూ.17,000కు పెంచారు. చాలా ఆనందంగా ఉంది. మా అబ్బాయి ఇప్పుడు ఐదో తరగతి చదువుతున్నాడు. గతంలో కంటే మరో రూ.2 వేలు అదనంగా అందుకుంటాం. ఈ మేనిఫెస్టో ఆకర్షణీయంగా ఉంది. వైఎస్సార్‌సీపీ గెలుపునకు ఇది ఉపయోగపడుతుంది.

– టి.గణపతిరావు, మెడికల్ షాపు నిర్వాహకుడు, ఆరిలోవ

ఎంవీవీ గెలిస్తే.. ప్రతి ఓటరూ గెలిచినట్టే



సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీవీ సత్యనారాయణ, చిత్రంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

- తూర్పులో వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం..
- వ్యాపారం, సినిమాలు వదిలి ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చా..
- పార్టీ నాయకుల సమావేశంలో తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ భావోద్వేగ ప్రసంగం

ఎంవీపీ కాలనీ: విశాఖ తూర్పులో ఎంవీవీ సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిస్తే.. నియోజకవర్గంలోని ఓటర్లంతా ఎమ్మెల్యేగా గెలిచినట్టేనని విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజవర్గ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం రాత్రి వెంకోజీపాలెంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లతో ఆయన వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్సా ఝాన్సీతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎంవీవీ భావోద్వేగ ప్రసంగం చేశారు. తూర్పులో తాను గెలిస్తే ఓటర్లు అంతా గెలిచినట్టేనన్నారు. నియోజకవర్గ ప్రజల మంచి, చెడుల్లో, సమస్యల పరిష్కారంలో 24 గంటలూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తూర్పులో వెలగపూడి తోపు అనే ప్రగల్భాలకు గండికొట్టామని చెప్పారు. కేవలం ఆరు నెలల్లోనే వెలగపూడికి ఓటమి భయం కలిగించామన్నారు. రెయ్యి మీసాలు తిప్పడం కాదు.. ఎన్నికల్లో గెలిచి పులి మీసాలు తిప్పుదాం అంటూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. వచ్చే ఎన్నికల్లో తూర్పులో ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండానే అన్న ఆయన.. ఇందుకు పార్టీ కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మీసాల ముసలోడి సీన్ అయిపోయిందని, ప్రజా సంక్షేమంలో తాను కింగ్‌గా నిలుస్తానని ఎంవీవీ చెప్పారు. వ్యాపారం, సినిమాలు వదిలేసి ప్రజా సేవా చేయాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పార్టీ కోసం, మన నాయకుడు జగన్ కోసం, కార్యకర్తల భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.

నిజాయితీతో కూడిన మేనిఫెస్టో

నిజాయితీతో కూడిన మేనిఫెస్టోను విడుదల చేసి సీఎం జగన్ మరో చరిత్ర సృష్టించారని ఎంపీ ఎంవీవీ కొనియాడారు. ఈ మ్యానిఫెస్టోను బలంగా నియోజకవర్గ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అఖండ గెలుపులో విశాఖ తూర్పు నియోజకవర్గం కూడా భాగం కావాలన్నది తన ఆకాంక్ష అని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు కార్యకర్తలంతా వచ్చే 15 రోజులు శ్రమించాలని కోరారు. పార్టీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధానిగా వెలుగొందాలంటే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర ప్రజల తలరాతలు మార్చేలా సీఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారన్నారు. గతంలో ఎన్నడూ లేని మెజారిటీతో వైఎస్సార్‌సీపీని తూర్పులో గెలిపించేందుకు కార్యకర్తలు, ముఖ్యనాయకులు శ్రమించాలన్నారు. అనంతరం మేనిఫెస్టో కాపీలను విడుదల చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, పార్టీ నాయకులు గొలగాని శ్రీనివాస్, మొల్లి అప్పారావు, పేర్ల విజయచందర్, పీవీ నారాయణ, బోని శివరామకృష్ణ, రామచంద్రరావు, వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, తదితరులు

అపోలోలో గుండెకు అరుదైన చికిత్స



మీడియాతో మాట్లాడుతున్న కార్డియాలజీ విభాగం వైద్యులు

ఆరిలోవ: హెల్త్ సిటీలోని అపోలో ఆస్పత్రిలో కార్డియాలజీ వైద్య నిపుణులు గుండె వ్యాధికి అత్యాధునిక వైద్య పరికరాలను వినియోగించి అరుదైన శస్త్ర చికిత్స చేశారు. అపోలోలో శనివారం విలేకరులతో కార్డియాలజీ నిపుణుడు డాక్టర్ ప్రాణిగ్రహి మాట్లాడుతూ 55 సంవత్సరాలు ఓ వృద్ధుడు హార్ట్ ఫెయిల్యూర్‌తో పాటు ఎనీమియా వ్యాధితో బాధపడుతూ అపోలోకు వచ్చారన్నారు. ఆయనకు పరీక్షలు చేయగా.. అరుదైన గుండె వ్యాధిగా తేలిందన్నారు. దీంతో ఆయనకు త్రీ డిస్క్ అంబ్రెల్లా పరికరం ఉపయోగించి కవాటాన్ని సరి చేశామన్నారు. ముందుగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేసినట్లు తెలిపారు. అనంతరం త్రీడీ ఎకో, సిటీ పరీక్షలు నిర్వహించామన్నారు. ఆ పరీక్ష రిపోర్టులో మెడియల్ సైట్లో, యాంటిరో లాటరల్ సైట్లో కవాటాలు లీక్ అయినట్లు గుర్తించామన్నారు. ప్రమాదకరమైన ఈ లీకులకు శస్త్ర చికిత్స చేయకుండానే ఆధునిక విధానంలో విజయవంతంగా మూయించినట్లు తెలిపారు. ప్రస్తుతం బాధిత వృద్ధుడు ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ బారువా, డాక్టర్ త్రివేధి, డాక్టర్ శశాంక్, డాక్టర్ చక్రధర్ పాల్గొన్నారు.

భర్త వేధింపులతో మహిళ ఆత్మహత్య

ఆరిలోవ: ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధి సీతకొండ సమీప వైఎస్సార్ సీ వ్యూ పాయింట్ వద్ద శుక్రవారం రాత్రి సముద్రం ఒడ్డుకు కొట్టుకొచ్చిన మహిళ మృతదేహాన్ని ఎంవీపీ కాలనీకి చెందిన శైలజ(32)గా పోలీసులు గుర్తించారు. ఆమె భర్త వేధింపులు తాళలేక సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకొన్నట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. ఈమెకు ఇద్దరు పిల్లలున్నారన్నారు. భర్త వేధిస్తున్నట్లు ఇటీవల ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో శైలజ ఫిర్యాదు చేశారు. ఈ ఆత్మహత్య కేసును ఎంవీపీ పోలీసులకు అప్పగిస్తామని తెలిపారు.

సీఐఐ హెచ్ఆర్ పోటీల్లో విజేత హెచ్‌పీసీఎల్



గెలిపొందిన సంస్థల ప్రతినిధులు

బీచ్ రోడ్డు : సీఐఐ విశాఖపట్నం హెచ్ఆర్ బెస్ట్ ప్రాక్టీసెస్ కాంపిటీషన్ 2024 విజేతగా హెచ్‌పీసీఎల్ సంస్థ నిలిచింది. ఈ మేరకు నగరంలోని ఒక హోటల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో 15 సంస్థలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ఆయా సంస్థల వ్యాపార వ్యూహం, హెచ్ఆర్ అలైన్‌మెంట్, వ్యాపార పనితీరు, దాని ప్రభావం, ఫలితాలను ఉత్పత్తి చేయడంలో హెచ్ఆర్ సాధనలు, హెచ్ఆర్ సిస్టమ్‌ల సాంకేతిక పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఇన్ఫోసిస్ హెడ్ సురేష్ నర్రా, అజినోటటో బయో ఫార్మా సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ పీఎస్ ఠాగుర్, ప్రభావత్ మోహన్ వ్యవహరించారు. ఈ పోటీల్లో మొదటి రన్నర్‌గా ఎస్ఎస్ఎఫ్ ఇండియా, రెండో రన్నరప్‌గా కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థలు నిలిచాయి. విజేతలకు సీఐఐ విశాఖపట్నం మాజీ చైర్మన్ సాంబశివరావు బహుమతులు అందజేశారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు

కొమ్మాది: టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారంలో అనేక చోట్ల ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆర్వో భాస్కర్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అడ్వకేట్స్ ఎన్.సంతోష్‌కుమార్, ఇ.గిల్‌బర్ట్ శనివారం ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడలో శుక్రవారం టీడీపీ నాయకుల ఎన్నికల ప్రచారం అనంతరం డబ్బు పంపిణీ, శనివారం 6వ వార్డు కొమ్మాది త్రిశక్తి ఆలయంలో టీడీపీ కండువా వేసుకుని గంటా రవితేజ కోలాటం చేశారు.

విశాఖ నుంచే సీఎం జగన్ పరిపాలన



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ

- వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ
- 22వ వార్డులో మేము సిద్ధం సభ



సిద్ధం సభలో పాల్గొన్న 22వ వార్డు ప్రజలు

ఏయూ క్యాంపస్: త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ నగరం నుంచి పరిపాలన సాగిస్తారని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం సాయంత్రం 22వ వార్డులో నిర్వహించిన మేము సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. నగరాన్ని గత ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారన్నారు. కూడళ్లు, రహదారులు, వార్డులు ప్రతీ అంశాన్ని ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దామన్నారు. పార్కుల ఆధునీకరణ, బీచ్‌రోడ్డు అభివృద్ధితో సుందర విశాఖను సాకారం చేశామన్నారు. తాగునీటి కొరత, విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం సరఫరా చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని చేరువ చేయడం లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో రూపకల్పన జరిగిందన్నారు. శత శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ బాసటగా నిలవాలని కోరారు. మీరు వేసే ఓటు రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందన్నారు. ఓటు అనే ఆయుధంతో సీఎంకు మరింత శక్తిని, విజయాన్ని అందించి మరోసారి ముఖ్యమంత్రిగా చేద్దామన్నారు. టీడీపీ నాయకులు కేసులు వేసి విశాఖను పరిపాలన రాజధానిగా కాకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వార్డు ప్రజలంతా తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని 14 సంవత్సరాల పాటు పాలించిన చంద్రబాబుకు అమ్మఒడి వంటి పథకం ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం ఎప్పుడైనా వెలగపూడి ఆలోచన చేశారా? అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్, 20వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి, ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివ గణేష్, మండల అధ్యక్షుడు మువ్వల సురేష్, ఇన్‌చార్జిలు, డైరెక్టర్లు, చైర్మన్లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నంబరు-1 డీలర్ పద్మజ సుజుకి



బహుమతులు అందుకుంటున్న వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్

బీచ్ రోడ్డు: సేల్స్‌లో నేషనల్ కేటగిరీలో ఆల్ ఇండియా నంబరు-1 డీలర్‌గా పద్మజ సుజుకి విశాఖపట్నం నిలిచింది. అఖిల భారత సుజుకి డీలర్స్ సదస్సును శనివారం బీచ్ రోడ్డులోని నొవొటెల్‌లో నిర్వహించారు. ఈ సదస్సులో సేల్స్ కేటగిరీలో విశాఖపట్నం పద్మజ సుజుకి మొదటి స్థానంలో నిలవగా, విజయవాడ పద్మజ సుజుకి రెండో స్థానంలో నిలిచింది. ఉత్తమ సర్వీస్ కేటగిరీలో విశాఖపట్నం పద్మజ సుజుకి రెండో స్థానంలో నిలిచింది. ఈ మేరకు బహుమతులను వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్, ఎండీ వరుణ్ దేవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్ అందుకున్నారు.

మాతృవందనం పురస్కారం ప్రదానం



సత్యవాడ సోదరీమణులకు పురస్కారం ప్రదానం చేస్తున్న డాక్టర్ కూటికుప్పల సూర్యారావు

ఏయూ క్యాంపస్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మాతృవందనం పురస్కారాన్ని సత్యవాడ సోదరీమణులకు డాక్టర్ కూటికుప్పల సూర్యారావు ప్రదానం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా నిర్విరామంగా సాహితీ సేవ చేస్తున్న వారికి ఈ పురస్కారాన్ని అందజేశారు. శనివారం చినవాల్తేరులోని వారి స్వగృహంలో ఈ పురస్కారాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహితీ వేత్తలు, ఆకాశవాణి సిబ్బంది పాల్గొన్నారు.